


సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
18 వ వసంతంలోకి



మెదక్



సంగారెడ్డి



సిద్దిపేట

మంగళవారం 1 ఏప్రిల్ 2025

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డ్రీమ్ ప్రాజెక్ట్

- ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనారిటీ ఇతర వెనుకబడిన తరగతుల నిరుద్యోగ యువత ఆర్థికంగా ఎదగాలి.
- రాజీవ్ యువ వికాసం పథకం ప్రగతిపై నిరంతరం సమీక్షిస్తా... రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క.
- రాజీవ్ యువ వికాసం పథకానికి ఎక్కువమంది దరఖాస్తులు చేసుకునే యువతను ప్రోత్సహించాలి.
- దరఖాస్తుదారులకు రెవెన్యూ అధికారులు కుల ఆదాయ ధృపత్రాలు వెంటనే మంజూరు చేయాలి కలెక్టర్ క్రాంతి వల్లూరు.
- ఆన్లైన్లో దరఖాస్తు చేసిన దరఖాస్తు ఫారాలు ప్రజా పాలన కేంద్రాలలో సమర్పించాలి.

: జిల్లా అధికారులతో కలెక్టర్ వల్లూరు క్రాంతి సమీక్ష.



మిగతా 5లో



## యువతకు స్వయం ఉపాధి కింద రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సహాయం

: జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



మిగతా 5లో

## రంజాన్ పండుగ శుభాకాంక్షలు

- ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల.సంజీవరెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల.చంద్రశేఖర్ రెడ్డి





మిగతా 5లో

## వీరభద్ర స్వామి ఆలయంలో ఉగాది పంచాంగ శ్రవణం

సంగారెడ్డి మేజర్ న్యూస్ : ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని సంగారెడ్డి మున్సిపాలిటీలోని కొత్త బస్టాండ్ ఎదురుగా ఉన్న శ్రీ భద్రకాళి సమేత వీరభద్రస్వామి ఆలయంలో ఘనంగా పంచాంగ శ్రవణ కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై, శ్రద్ధాభక్తులతో పంచాంగ శ్రవణాన్ని ఆలకించారు. ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు నూతన సంవత్సర ఫలితాల గురించి ఆసక్తిగా జ్యోతిష్యులను సంప్రదించి, రాబోయే సంవత్సరం తమకు ఎలా ఉండబోతుందనే విషయంపై వివరాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వీరశైవ బాంధవులు, భక్తులు పాల్గొని ఆలయ పవిత్రతను అనుభవించారు. ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని ఆలయ పరిసరాలను శుభ్రంగా అలంకరించి, పూజా కార్యక్రమాలను అంగరంగ వైభవంగా నిర్వహించారు.సంవత్సరాది వేడుకలు భక్తుల ఆనందాన్ని పెంచగా, ఈ ఉత్సవం వారికి కొత్త ఆశలను కలిగించింది. భక్తుల ఉత్సాహం, అర్చకుల వేడుకలు ఆలయాన్ని ఆనందోత్సాహాలతో నింపాయి.



## దుబ్బాక సమగ్ర అభివృద్ధికి కట్టుబడి ఉన్నా

- మూడు ముక్కలుగా ఉన్న దుబ్బాక ను సరిచేస్తాం
- దుబ్బాకలో యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ
- సమీకృత హాస్టల్ నిర్మాణం కు మంజూరు ఇచ్చిన సీఎం రేవంత్ రెడ్డి
- పార్టీలకు అతీతంగా దుబ్బాక అభివృద్ధి కోసం ముందుకు సాగుదాం
- దుబ్బాకలో రెవిన్యూ డివిజన్ రింగ్ రోడ్డు
- ప్రాజెక్టు ఉప కాలువల నిర్మాణం రోడ్ల నిర్మాణం కు సానుకూలంగా స్పందించినద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- సి ఎం కు కృత్ఞతలు తెలిపిన దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి..

మిగతా 4లో



# ఉగాది పంచాంగ శ్రవణ కార్యక్రమంలో పాల్గొన్న పులిమామిడి రాజు





సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : సదాశివపేట పట్టణంలోని పాతకేరి లోని పి.ఎం.ఆర్ గణేష్ మండపంలో ఏర్పాటు చేసిన శ్రీ విశ్వ వాసు నామ సంవత్సర ఉగాది ని పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పులి మామిడి రాజు ఆధ్వర్యంలో శ్రీ ఈశ్వర మార్కండేయ దేవస్థానం పురోహితులు మహేశ్వర్ అర్చకుల వారిచే పంచాంగ శ్రవణం నిర్వహించడం జరిగింది. ఈ సంవత్సరం అన్ని రంగాల వారు అభివృద్ధి చెందుతారని, ఆదివారము నాడు ఉగాది వచ్చి న్నందున సూర్యుడు అధిపతిగా, రాజుగా ఉంటాడని, మంత్రిగా చంద్రుడు ఉండడం వలన తెల్లని పంటలు అనగా పత్తి గాని, కుసుమలు, నువ్వులు, అదేవిధంగా ఎర్రని దాన్యములు గోధుమలు, కందులు, ఆవాలు లాంటి పంటలు సమృద్ధిగా పండుతాయని వివరించారు. బంగారం ధరలు పెరుగు తాయన్నారు. సకాలంలో వర్షాలు పడతాయన్నారు. రాజకీయంగా కేంద్రంలో గాని, రాష్టంలో గాని బాగుంటుందని, దేశ కీర్తి ప్రతిష్టలు మరింతగా పెరుగుతాయని, క్రీడలలో, పరిశోధనలలో భారతదేశం మరింత ప్రఖ్యాతి చెందుతుందన్నారు. తదుపరి పులిమామిడి రాజు తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికి విశ్వవాసు నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 12వ వార్డు ప్రజలు, ఉషా కిరణ్ యూత్ సభ్యులు మరియు పి.ఎం.ఆర్ యువసేన నాయకులు పాల్గొన్నారు.

# నాడు ఆహార భద్రత చట్టం అమలు

***- నేడు పేదలకు సన్న బియ్యం పంపిణీ కాంగ్రెస్ ప్రభుత్వ ఘనతే...!***

***- ఉగాది, రంజాన్ పర్వదినాన రేషన్ షాపులలో సన్న బియ్యం అమలు***

***- మైనార్టీల సంక్షేమానికి కట్టుబడిన కాంగ్రెస్ సర్కార్***

***: జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంకుంట నర్సారెడ్డి***



యూపీఏ చైర్ పర్సన్ సోనియా గాంధీ ఆదేశాలతో నాటి ప్రధాని మన్మోహన్ సింగ్ ఆహార భద్రతా చట్టం అమలు చేయగా, నేడు రాష్ట్రంలోని పేదలందరికీ సన్న బియ్యం పంపిణీ కాంగ్రెస్ ప్రభుత్వ ఘనతే అని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి పేర్కొన్నారు. రంజాన్ పర్వదిన సందర్భంగా మైనార్టీలకు పండగ శుభాకాంక్షలు తెలుపుతూ, సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అట్టడుగు నిలిచిన మైనార్టీల అభ్యున్నతికి కట్టుబడి పని చేస్తున్నట్లు స్పష్టం చేశారు. కాగా రాష్ట్ర చరిత్రలో సన్న బియ్యం పంపిణీ పథకం చారిత్రాత్మకం కానుండగా, దివంగత ప్రధాని ఇందిరాగాంధీ వెట్టి చాకిరి విముక్తి పథకం, ఆలాగే కూడు, గుడ్డ, ఇల్లు లక్ష్యంతో పేదలను తీర్చిదిద్దునట్లు స్పష్టం చేశారు. సామాజిక న్యాయం లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి అన్ని వర్గాల ఆర్థిక అభివృద్ధికి కృషి చేస్తూ పథకాలను నేరుగా వర్తింపజేస్తున్నట్లు చెప్పారు. అయితే గత కెసిఆర్ ప్రభుత్వ హయాంలో బియ్యం మాఫియా ఇష్టారాజ్యంగా మారగా, సాక్షాత్తు అప్పటి ఎమ్మెల్యేలు సీఎంఆర్ ధాన్యం, బియ్యాన్ని పక్కదారి పట్టించినట్లు ఆరోపించారు. ముఖ్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం రూ 10665 కోట్లు వెచ్చిస్తూ 2 కోట్ల 85 లక్షల మంది లబ్ధిదారులకు ప్రయోజనం చేకూరుస్తున్నట్లు స్పష్టం చేశారు. అంతేకాకుండా అర్హులైన పేదలందరికీ తెల్ల రేషన్ కార్డులు త్వరలోనే అందించనున్న కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాల్లో పేదలకు గూడు కల్పించే లక్ష్యంతో రూ 5 లక్షల వ్యయంతో ఇండ్ల నిర్మాణాలు చేపడుతున్నట్లు తెలిపారు. 6 గ్యారంటీల అమలు, పంట రుణమాఫీ వంటి సాహసోపేత నిర్ణయాలతో సీఎం రేవంత్ రెడ్డి ప్రజల మన్ననలు పొందుతుండగా, ఉగాది, రంజాన్ పర్వదిన సందర్భంగా పేదలందరికీ సన్నబియ్యం పంపిణీ చేపట్టడం పట్ల పేదల నుండి హర్షం వ్యక్తం అవుతుందని అన్నారు. అలాగే గజ్వేల్ పట్టణంలో మజీద్ కమిటీ చైర్మన్ మతీన్ మరియు ఇతర మైనార్టీ పెద్దలు, ముస్లిం సోదరులకు ఆయన రంజాన్ పండగ పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు.

# సైదాపూర్ లో కాంగ్రెస్ నేత హాజీ పటేల్ ఆధ్వర్యంలో ఈద్ మిలాప్

**- సోదరా భవానికి ప్రతీక రంజాన్**



కొండాపూర్ మేజర్ న్యూస్: రంజాన్ పండగ సోదరా భవానికి ప్రతిక అని కొండాపూర్ సిఐ వెంకటేష్ అన్నారు. సోమవారం కొండాపూర్ మండలం పరిధిలోని సైదాపూర్ లో కాంగ్రెస్ నేత హాజీ పటేల్ ఆధ్వర్యంలో రంజాన్ పండుగను పురస్కరించుకొని ఈద్ మిలాప్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు చెప్పారు. ఈ కార్యక్రమం కొండాపూర్ ఎస్సై భరత్ కుమార్ రెడ్డి కాంగ్రెస్ నేతలు సునీల్ , ఫర్ వేజ్, ప్రవీణ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# అనంత సాగర్ లో వక్ఫ్ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా ముస్లింల నిరసన



కొండాపూర్ మేజర్ న్యూస్ : అనంతసాగర లో వక్ఫు సవరణ బిల్లును పార్ల మెంట్లో బిల్లు పేరుతో కేంద్ర ప్రభుత్వం కక్షపూరితంగా అన్యాయంగా పార్లమెంట్ లో వక్ఫ బోర్డ్ సవరణ బిల్లు తీసుకువచ్చి జెపిసి కమిటీ పేరుతో డ్రామాలాడుతోందని ముస్లిం మత పెద్దలు ఆరోపించారు. సోమవారం రంజాన్ పండగ సందర్భంగా ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డ్ పిలుపు మేరకు కొండాపూర్ మండలంలోని అనంత సాగర్ లోని సెంటర్ లో ఈద్గాలో ప్రార్థనల అనంతరం నల్ల రిబ్బన్ లు ధరించి కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన వక్ఫ బోర్డ్ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా శాంతియుతంగా నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ముస్లిం మత పెద్దలు మాట్లాడుతూ వక్ఫ బోర్డ్ సవరణ బిల్లు పేరుతో వక్ఫ ఆస్తులను కాజేయడానికి కేంద్ర ప్రభుత్వం కుట్ర చేస్తుందని ఇది హేయమైన చర్య అన్నారు. కేంద్ర ప్రభుత్వం వక్ఫ సవరణ బిల్లును ఉపసంహరించుకోవాలని ముస్లింలు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజి జడ్ పి కో ఆప్షన్ సభ్యుడు అమీనొద్దీన్, ముస్లిం పెద్దలు వహీద్, జలీల్, జాకీర్, అజీమ్ పాష, మోహీన్, మహా మూద్, చాంద్ పాషా, ఆయాజ్ లున్నారు.

# చలివేంద్రం ఏర్పాటు అభినందనీయం : మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు

జిన్నారం మేజర్ న్యూస్:ప్రజాసేవతో పాటు సేవా కార్యక్రమాలను చేపట్టడం అభినందనీయమని కాంగ్రెస్ నాయకులు అన్నారు.సోమవారం మున్సిపాలిటీ పరిధిలోని కొత్త బస్టాండ్ వద్ద మాజీ కౌన్సిలర్ చంద్రయ్య ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని కాంగ్రెస్ నాయకులు హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ... వేసవి సందర్భంగా ప్రజల దాహార్తిని తీర్చేందుకు మాజీ కౌన్సిలర్ చంద్రయ్య ముందుకు రావడం



అభినందనీయమన్నారు. ప్రతి ఏటా సేవా కార్యక్రమాలను చేపడుతుండడం పై సంతోషం వ్యక్తం చేశారు. బాటసారులు, ప్రయాణికులు, ప్రజలు




చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ కౌన్సిలర్లను ను,స్థానిక నాయకులను చంద్రయ్య ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఐ ఎన్ టి యు సి జిల్లా ఉపాధ్యక్షులు పి.లక్ష్మారెడ్డి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ అనిల్ కుమార్ రెడ్డి, కాంగ్రెస్ టౌ న్ అధ్యక్షులు పి.జైపాల్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ రాజు, చక్రపాణి, వెంకటయ్య, రాజగోపాల్, దిననాథ్, లక్కన్, శ్రీను, మోజెష్, ఆటో యూనియన్ నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో ఘనంగా రంజాన్ వేడుకలు



మునిపల్లి మేజర్ న్యూస్: మునిపల్లి మండల వ్యాప్తంగా సోమవారం నాడు ముస్లిం సోదరులు రంజాన్ పండుగను ఘనంగా జరుపు కున్నారు.ఈ సం దర్భంగా ఈద్గాల వద్దకు ముస్లింలు చేరుకుని నమాజ్ చేసి ఒకరికొకరు అలింగనం చేసుకుంటూ పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. కార్యక్రమంలో పలువురు ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

# మతసామరస్యానికి రంజాన్ నిదర్శనం : మాజీ జెడ్పిటిసి కొలన్ బాల్ రెడ్డి



జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపాలిటీ పరిధిలో ముస్లిం సోదరులు పవిత్ర రంజాన్ పండుగను అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు.స్థానిక ఈద్గాలలో మత పెద్దల సమక్షంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ జడ్పిటిసి కొలన్ బాల్ రెడ్డి, మాజీ ఎంపీపీ రవీందర్ రెడ్డి, బిజెపి మున్సిపల్ శాఖ అధ్యక్షుడు కె జె ఆర్ ఆనంద్ కృష్ణారెడ్డిలు ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. వారిని ఆత్మీయంగా అలింగణం చేసుకొని పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ప్రేమ సోదర భావం శాంతికి చిహ్నమే రంజాన్ పర్వదినం అన్నారు. హిందూ ముస్లిం సోదరులు కలిసి పండుగను జరుపుకుంటూ మతసామరస్యం చాటుకోవడం స్ఫూర్తిదా యకమన్నారు. 30 రోజుల కఠోర ఉపవాస దీక్షలు పూర్తిచేసిన ముస్లిం సోదరులకు రంజాన్







శుభాకాంక్షలు తెలిపారు. చక్కగా వర్షాలు కురిసి పంటలు సమృద్ధిగా పండి ప్రజలంతా సుఖ సంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు, ముస్లిం మత పెద్దలు, మైనార్టీ అధ్యక్షులు మహమ్మద్ అమీర్ ఖాన్, మాజీ కో ఆప్షన్ నెంబర్ మునీర్, యువకులు, ఎండి ఇమ్రాన్, తయార్, కాసిం, సోయాల్, షాబాజ్, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మహత్యల ఆలోచనలు వద్దు!

**- నిశ్శబ్దంగా మృత్యువుతో పోరాడుతున్న యువత**
**- మద్యం, మాదక ద్రవ్యాలు, ఆర్థిక భారాలు, బెట్టింగ్, కుటుంబ విభేదాల వల్ల పెరుగుతున్న ఆత్మహత్యలు**



రాయపోల్, మేజర్ న్యూస్: ప్రతి ఉదయం మనం వార్తాపత్రికలు తెరిచినప్పుడల్లా ఎక్కడో ఓ యువకుడు, యువతి ఆత్మహత్య చేసుకున్న వార్త కంటపడుతుంది. కొన్ని క్షణాలపాటు ఆ వార్త మనల్ని కదిలించినా, కొద్ది సేపటికి మర్చిపోతాం. యువత కలల ప్రపంచాన్ని ఊహించుకుంటూ ఎదుగుతున్నారు. కానీ వారి లోపల నడుస్తున్న మానసిక పోరాటాన్ని ఎవ్వరూ గమనించటం లేదు. కుటుంబ సభ్యులతో నవ్వుతూ మాట్లాడినా, స్నేహితులతో సరదాగా గడిపినా, లోపల మాత్రం తీవ్ర ఒత్తిడిని అనుభవిస్తూ ఒక్కసారిగా తుది నిర్ణయాలు తీసుకుంటున్నారు. నిత్యం ఒత్తిడితో ఉండే యువత మనస్తత్వాన్ని మనం అర్థం చేసుకోకపోతే, వారి భవిష్యత్తును కాపాడలేం. మనం రోజూ వార్తల్లో చదివే ఆత్మహత్య ఘటనలు కేవలం ఒక న్యూస్ కాదుబీ అవి ఒక తల్లిదండ్రిని మరియు పిల్లల కోరికలు, అచీవ్మెంట్స్ అన్నింటిన ఒక్కసారిగా నాశనమయ్యేలా చేసే విషాద సంఘటనలు. నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో (ఎన్.సి.అర్.బి) అధ్యయనాల ప్రకారం భారత్లో ప్రతి గంటకు 35 మంది యువతీయ-వకులు ఆత్మహత్య చేసుకుంటున్నారు, ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ) నివేదికల ప్రకారం, 18-29 సంవత్సరాల వయస్సు గల యువతలో మరణానికి ప్రధాన కారణాల్లో ఆత్మహత్య రెండవ స్థానంలో ఉంది. అయితే, యువతను ఈ దారిలోకి నెడుతున్న అంశాలను మనం విశ్లేషించాలి. భారతదేశ యువతను మానసికంగా కుంగదీస్తున్న ప్రధాన సమస్య ఆర్థిక ఒత్తిడి. చదువుకోవడానికి తీసుకున్న విద్యా రుణాలు, నిరుద్యోగ భయం, కుటుంబానికి ఆర్థిక సహాయం చేయాల్సిన బాధ్యత %-% ఇవన్నీ యువతను తీవ్ర ఒత్తిడికి గురిచేస్తున్నాయి. ప్రత్యేకించి ఇంజినీరింగ్, మెడికల్ విద్యార్థుల కోసం ఉద్దేశించిన కోర్సుల ట్యూషన్ ఫీజులు సామాన్య కుటుంబాలకు మించిన భారం అవుతున్నాయి. ఉదాహరణకు, ఒక ప్రైవేట్ మెడికల్ కాలేజీల్లో ఏం.బి.బి.ఎస్ కోర్సు ఫీజు రూ. 50 లక్షల నుంచి 1.25 కోట్లు వరకు ఉంటోంది. మధ్య తరగతి కుటుంబాలకి ఇంత భారీ భారం మోస్తూ చదవడం ఓ ఛాలెంజ్గా మారుతుంది. ఎన్.సి.అర్.బి గణాంకాల ప్రకారం, గత ఏడాది ఆత్మహత్యలు చేసుకున్న యువతలో 30శాతం మంది ఆర్థిక ఇబ్బందుల కారణంగా ప్రాణాలు కోల్పోయారు. అమెరికాలో 45 మిలియన్ మంది విద్యార్థులు విద్యా రుణాల బారిన పడగా, భారత్లోనూ అదే పరిస్థితి. యువతపై కుటుంబ సభ్యులు అంచనాలను పెంచడం, వారిపై అధిక ఒత్తిడిని పెంచడం కూడా వారిని ఆత్మహత్యల వైపు నడిపిస్తోంది. తల్లిదండ్రులు తమ పిల్లల భవిష్యత్తును కేవలం మార్కుల, జీతాల పరంగా మాత్రమే అంచనా వేస్తే, వారి భావోద్వేగాలను అర్థం చేసుకోలేకపోతే, పిల్లలు ఒంటరితనంలో మునిగిపోవటంతో పాటు, విద్యార్థులపై తీవ్రమైన ఒత్తిడి పడుతోంది. ఇండియన్ బ్యాంక్స్ అసోసియేషన్ (ఐ.బి.ఏ) నివేదిక ప్రకారం, 2023 నాటికి భారతదేశంలో విద్యార్థులపై రూ. 1.5 లక్షల కోట్లు విద్యా రుణ భారం ఉంది. విద్యార్థులు చదువు పూర్తి చేసిన తరువాత తగినంత ఆదాయ వనరులు లేకపోవడం, ఉద్యోగ అవకాశాలు తక్కువగా ఉండటం, రుణాన్ని తిరిగి చెల్లించలేని స్థితిలో ఉండటం %-% ఇవన్నీ ఆత్మహత్యలకు దారితీస్తున్నాయి. మహారాష్ట్రలో ఇటీవలే ఓ విద్యార్థి తన మెడికల్ విద్య పూర్తి చేసినా ఉద్యోగం రాక, రుణ ఒత్తిడిని తట్టుకోలేక ప్రాణాలు తీసుకున్న ఘటన తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. ఆర్థిక ఒత్తిడి, నిరుద్యోగ భయాలతో యువత డబ్బు సంపాదించడానికి తక్షణ మార్గాలను వెతుకుతూ, ఆన్లైన్ బెట్టింగ్, గేమింగ్ యాప్ల వలలో పడుతున్నారు. రమ్మీ, క్రికెట్ బెట్టింగ్, పోకర్ వంటి యాప్లు యువతను లాభాల ఆశతో మోసగిస్తున్నాయి. ఓడిపోయినప్పుడు అప్పులు పెరిగి, వారిని తీవ్ర ఆర్థిక ఒత్తిడికి గురిచేస్తున్నాయి. గతేడాది మహారాష్ట్రలో ఓ యువకుడు రూ.12 లక్షలు బెట్టింగ్లో కోల్పోయి ఆత్మహత్య చేసుకున్న ఘటన అందరికీ గుణపాఠం కావాలి. చైనా ప్రభుత్వం గేమింగ్ వ్యసనాన్ని నియంత్రించేందుకు కఠినమైన నిబంధనలు అమలు చేస్తోంది. యువత రాత్రిపూట గేమ్స్ ఆడకుండా, మితంగా గడపాలని నిబంధనలు పెట్టింది. కానీ భారత్లో ఇప్పటికీ సమర్థమైన నియంత్రణ లేదు. బెట్టింగ్ యాప్లు యువతను క్షణిక సంపద ఆశతో మోసం చేస్తున్నా, తల్లిదండ్రులు, సమాజం వాటి ప్రభావాన్ని అర్థం చేసుకోవడం లేదు. ఇక భారతదేశంలో మద్యం మరియు మాదక ద్రవ్యాల వినియోగం ప్రమాదకరంగా పెరుగుతోంది. అఖిల భారత వైద్య విజ్ఞాన సంస్థ (ఎయిమ్స్) నిర్వహించిన అధ్యయనం ప్రకారం, యువతల 15-30 సంవత్సరాల వయ-స్సు గల యువతలో 60శాతం మందికి పైగా మద్యం లేదా ఇతర మాదక ద్రవ్యాలకు బానిసలవుతున్నారు. సరదాగా మొదలైన ఈ అలవాటు కొంతకాలానికి తీవ్రమైన వ్యసనంగా మారి వారి జీవన ప్రమాణాలను పూర్తిగా దెబ్బతీస్తోంది. ఈ సమస్య కేవలం భారతదేశంలోనే కాదు. అమెరికాలో ప్రతి ఏటా దాదాపు వేలాది మంది మద్యం, మాదక ద్రవ్యాల కారణంగా ప్రాణాలు



కోల్పోతున్నారు. దక్షిణ కొరియాలో అధిక మద్యం వినియోగంతో పాటు ఆత్మహత్యల రేటు కూడా పెరుగుతోంది. భారత్ లో ప్రతి ఏడాదీ దాదాపు 13 వేల మంది మద్యం ప్రభావం వల్ల ఆత్మహత్య చేసుకుంటున్నారు. తాత్కాలికంగా సమస్యల నుంచి తప్పించుకోవడానికి మద్యం, డ్రగ్స్ వైపు వెళ్తున్న వారు, చివరకు మానసికంగా, శారీరకంగా పూర్తిగా కుంగిపోతున్నారు. భారతదేశంలో మద్యం దుకాణాల సంఖ్య పెరుగుతుండటం, డ్రగ్ మాఫియా పట్టు బిగుస్తుండటం, వాటికి నిరోధక చర్యలు తక్కువగా ఉండటంతో యువత మద్యం, డ్రగ్స్ వైపు ఆకర్షితులవుతున్నారు. మహారాష్ట్రలో పూణే, ముంబై లాంటి ప్రధాన నగరాల్లో కోకైన్, హెరాయిన్ వంటి ప్రమాదకర డ్రగ్స్ అధికంగా వినియోగంలో ఉన్నాయని నేషనల్ క్రైమ్ బ్యూరో నివేదికలు చెబుతున్నాయి. యువత ఈ వ్యసనాల నుంచి బయటపడే మార్గాన్ని కనుగొనక, మానసిక స్థిరత్వాన్ని కోల్పోయి ఆత్మహత్యల వైపు వెళ్తున్నారు. యువతలో వ్యసనాన్ని నయం చేసేందుకు అవసరమైన "డీ-అడిక్షన్ సెంటర్లు" దేశంలో తక్కువగా ఉన్నాయి. ప్రస్తుతం ప్రభుత్వం "నేషనల్ యాక్షన్ ప్లాన్ ఫర్ డ్రగ్ డిమాండ్ రిడక్షన్" కింద కొద్దిపాటి కేంద్రాలను నడుపుతున్నా, అవి చాలా తక్కువగా ఉన్నాయి. ప్రతి జిల్లాలో కనీసం ఒక ప్రభుత్వ డీ-అడిక్షన్ సెంటర్ ఉండేలా చర్యలు తీసుకోవాలి. ప్రైవేట్ కేంద్రాల్లో చికిత్స ఖరీదైనదిగా మారిపోతుండటంతో, ప్రభుత్వ ఆధ్వర్యంలో ఉచితంగా చికిత్స అందించే విధంగా బడ్జెట్ కేటాయించాలి.కుటుంబ సమస్యలు కూడా యువత మానసిక స్థితిని తీవ్రంగా ప్రభావితం చేస్తున్నాయి. తల్లిదండ్రుల మధ్య తరచూ గొడవలు, విడాకులు, పిల్లలపై నిర్లక్ష్యం %-% ఇవన్నీ పిల్లల ఎదుగుదలను దెబ్బతీస్తున్నాయి. ఓ ఇంట్లో ప్రేమతో పెరిగిన పిల్లలు భవిష్యత్తును ధైర్యంగా ఎదుర్కోగలరు. కానీ తల్లిదండ్రుల విభేదాల మధ్య పెరిగిన పిల్లలు అస్థిరతను అనుభవిస్తూ తీవ్ర ఒత్తిడికి గురవుతున్నారు. తల్లిదండ్రులు తమ పిల్లల అభిప్రాయాలను పట్టించుకోకపోతే, వారి మనోవేదనను అర్థం చేసుకోకపోతే, యువత ఒంటరితనంతో పోరాడుతూ చివరకు ఆత్మహత్య అనే తప్పుడు నిర్ణయానికి వెళ్తున్నారు. ప్రస్తుతం భారత ప్రభుత్వం "ఇంటిగ్రేటెడ్ కౌన్సెలింగ్ అండ్ వెల్ఫేర్ సెంటర్స్" కింద కొన్ని కేంద్రాలు నడుపుతున్నా, అవి చాలా తక్కువగా ఉన్నాయి. ప్రతి జిల్లా కేంద్రంలో "ఫ్యామిలీ కౌన్సెలింగ్ సెంటర్" ఏర్పాటు చేయాలి. పిల్లల భావోద్వేగాలను అర్థం చేసుకోవడానికి తల్లిదండ్రులకు ప్రత్యేకంగా " పాజిటివ్ పేరెంటింగ్" అనే అవగాహన తరగతులు ఏర్పాటు చేయాలి. ఈ సమస్యను అరికట్టేందుకు సమాజం, కుటుంబాలు, ప్రభుత్వాలు కలిసి పనిచేయాలి. స్కూళ్లు, కాలేజీల్లో మానసిక ఆరోగ్యంపై అవగాహన కల్పించాలి. పిల్లల భవిష్యత్తుపై తల్లిదండ్రులు వారి అభిరుచులను బట్టి మార్గదర్శనం చేయాలి. మద్యం, మాదక ద్రవ్యాల నియంత్రణకు కఠినమైన చట్టాలు అవసరం. బెట్టింగ్, గేమింగ్ యాప్ల నియంత్రణకు చైనా, దక్షిణ కొరియా లాంటి దేశాలను ఆదర్శంగా తీసుకోవాలి. ఒక యువకుడు లేదా యువతి ప్రాణాన్ని కోల్పోయినప్పుడు, బాధ కుటుంబానికే కాదుబీ అది సమాజం, దేశం కూలిపోయే ఓ కీలకమైన ఆస్తి. "నీ సమస్య నాకు ముఖ్యం" అని యువతకు చెప్పగలిగితేనే, వారి ప్రాణాలను కాపాడగలం. పరణనికి ప్రణగా ప్రేమించ బిడ్డలను కోల్పోయిన కుటుంబాల్లో వెలసే నిశ్శబ్ద కేకలు మళ్ళీ వినిపించకుండా, అందరం యువత శ్రేయస్సు కోసం మంచి మార్గదర్శకాలతో ముందుకు రావాల్సిన సమయం ఇది.

**- వ్యాసకర్త భాగన్నగారి రవీందర్ రెడ్డి ఎం.ఏ జర్నలిజం**

## రంజాన్ పండగ శుభాకాంక్షలు
### తెలియజేసిన మాజీ ఎమ్మెల్యే



నారాయణఖేడ్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గం మండల తాజా మాజీ మండల కో ఆప్షన్ సభ్యులు నవాబ్ ఆహ్వానం మేరకు సోమవారం వారి ఇంటికి వెళ్లి వారికి మరియు వారి కుటుంబ సభ్యులకు రంజాన్ పండగ శుభాకాంక్షలు తెలియజేసిన ఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి ఈ కార్యక్రమంలో వారి వెంట మాజీ జడ్పీటీసీ లక్ష్మీబాయి రవీందర్ నాయక్, మాజీ సర్పంచ్ సంగప్ప, టిఆర్ఎస్వి నియోజకవర్గ అధ్యక్షులు అంజాగౌడ్, పట్టణ పార్టీ అధ్యక్షులు నగేష్ సెట్ కురుమ సంఘం తాలూకా ఉపాధ్యక్షులు మల్గొండ, మండల పార్టీ ఉపాధ్యక్షులు నర్సింలు యాదవ్, మండల యువత అధ్యక్షులు మచ్చేందర్, నాయకులు శివకుమార్, విట్టల్ రెడ్డి సామిల్, చింటూ నరేష్, శంకర్, దశరథ్, లక్ష్మయ్య మల్లారెడ్డి, జైపాల్ ముస్లిం సోదరులు కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రెండవ రోజు ఘనంగా బండ్ల ఊరేగింపు



కొల్చారం మేజర్ న్యూస్: మెదక్ జిల్లా కొల్చారం మండలం వ్యాప్తంగా ఉగాది పండగ పురస్కరించుకొని ఆయా గ్రామాల్లో ఆలయాల చుట్టూ బండ్ల ఊరేగింపు జరుపుకున్నారు రెండవ రోజు కొల్చారం లో ఎల్లమ్మ భూ లక్ష్మమ్మ రాధమ్మ దేవాలయాల చుట్టూ బండ్లు ఊరేగింపుజరిపారు ప్రతి సంవత్సరం ఉగాది రోజు మరుసటి రోజు రెండు రోజులు బండ్ల ఊరేగింపు జాతర జరుపుకుంటారు పెద్ద ఎత్తున జనాలు వచ్చి ఆలయాల్లో పూజలు నిర్వహించి ముక్కులను తీర్చుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరిస్తారు కొల్చారం మండలం వ్యాప్తంగా ఉగాది వేడుకలు ఘనంగా నిర్వహించారు చిన్న పెద్ద అని తేడా లేకుండా బండ్ల ఊరేగింపు జాతరలో పాల్గొని సంతోషం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు రాజకీయ నాయకులు మీడియా మిత్రులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## చలివేంద్రాలు ప్రజలదాహార్తిని తీర్చే కేంద్రాలు
### చలివేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే సంజీవరెడ్డి




నారాయణఖేడ్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గం మున్సిపల్ పట్టణ పరిధిలోని మనూర్ రోడ్ లో గల శ్రీ సత్యనారాయణ స్వామి మందిరం దగ్గర చలివేంద్రన్నీ సోమవారం ప్రారంభించిన ఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవ రెడ్డి వారి సందర్భంగా మాట్లాడుతూ చలివేంద్రాలు ప్రజల దహార్తిని తీర్చే కేంద్రాలు అని వారన్నారు ఈ కార్యక్రమంలో వారి వెంట కాంగ్రెస్ నాయకులు రమేష్ చౌహాన్ రామచందర్, విజయ్, తదితరులు పాల్గొన్నారు.

# దుబ్బాక సమగ్ర అభివృద్ధికి కట్టుబడి ఉన్నా

- మూడు ముక్కలుగా ఉన్న దుబ్బాక ను సరిచేస్తాం
- దుబ్బాకలో యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ
- సమీకృత హస్టల్ నిర్మాణం కు మంజూరు ఇచ్చిన సీఎం రేవంత్ రెడ్డి
- పార్టీలకు అతీతంగా దుబ్బాక అభివృద్ధి కోసం ముందుకు సాగుదాం
- దుబ్బాకలో రెవిన్యూ డివిజన్ రింగ్ రోడ్డు
- ప్రాజెక్టు ఉప కాలువల నిర్మాణం రోడ్ల నిర్మాణం కు సానుకూలంగా స్పందించినద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- సి ఎం కు కృత్ఞతలు తెలిపిన దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి..





దుబ్బాక సూర్యమేజర్ న్యూస్: నిజం నిష్టూరం అన్నట్లు సిద్దిపేట జిల్లాలో దుబ్బాక నియోజకవర్గం వెనుకబాటుకు గురైందని రాజకీయాలకు అతీతంగా దుబ్బాక సమగ్ర అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేయడం జరుగుతుందని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. దుబ్బాక సమగ్ర అభివృద్ధి కోసం ఇటీవల సీఎం రేవంత్ రెడ్డి ని కలవడం జరిగిందని అభివృద్ధి కి అండగా నిలుస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు.నేను కోరిన వెంటనే దుబ్బాకలో యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ సమీకృత హస్టల్ నిర్మాణం కు సీఎం రేవంత్ రెడ్డి మంజూరు చేయడం జరిగిందని సీ ఎం వో కార్యాలయం నుండి కలెక్టర్ కార్యాలయం కు భూ సేకరణ కోసం ఆదేశాలు రావడం జరిగిందన్నారు. దుబ్బాకలో స్కిల్ యూనివర్సిటీ కోసం 25ఎకరాలు సమీకృత హాస్టల్ నిర్మాణం కోసం 20 ఎకరాల భూమి ని రెవిన్యూ అధికారులతో కలిసి పరిశీలించడం జరిగిందన్నారు.దుబ్బాక నెత్తి మీద మల్లన్న సాగర్ ఉన్నా కాలువల నిర్మాణం లేకపోవడంతో ప్రయోజనం లేకుండా పోయిందని ప్రాజెక్టు మూలంగా మా గ్రామాలు మునిగిపోయాయని తీవ్రంగా నష్ట పోవడం జరిగిందన్నారు.మల్లన్న సాగర్ నుండి ఇతర జిల్లాలకు హైదరాబాద్ కు సాగునీరు తాగునీరు వెళుతుందని ఇక్కడ చెరువు కుంటలకు నీళ్లు అందడం లేదన్నారు. కాలువల నిర్మాణం కోసం సీఎం రేవంత్ రెడ్డి తో చర్చించడం జరిగిందని త్వరలో అధికారులతో సమీక్ష నిర్వహించి కాలువల నిర్మాణం కోసం కృషి చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. ఇప్పటికే దుబ్బాక నియోజకవర్గం గజ్వేల్ సిద్దిపేట మెదక్ నియోజకవర్గంలలో మూడు ముక్కలుగా ఉందని రెవిన్యూ డివిజన్ ఏసీపీ పోలీస్ స్టేషన్ లు మూడు వైపులా వెళ్లాల్సి వొస్తుందని సరి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉ ందన్నారు. అలాగే దుబ్బాక నియోజకవర్గం లో పీ ఆర్ ఆర్ అండ్ బీ రోడ్ల నిర్మాణం రెన్యూవల్ కోసం గతంలో రూ. 200 కోట్లు కేటాయించాలని సీఎం ను కోరడం జరిగిందని త్వరలో మంజూరు చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు.హెచ్ ఏ ఎం నిధుల ద్వారా రూ. 35కోట్లతో హబ్సిపూర్-లచ్చపేట డబుల్ రోడ్డు నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. దుబ్బాక కు రింగ్ రోడ్డు రెవిన్యూ డివిజన్ ఏసీపీ కార్యాలయం తదితర అభివృద్ధి పనులు చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అడిగిన వెంటనే నిధులు మంజూరు చేసిన సీఎం రేవంత్ రెడ్డి కి దుబ్బాక నియోజకవర్గ ప్రజల పక్షాన కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు.

# నేటి నుండి రాష్టము లో సన్న బియ్యం పంపిణీ

- తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి సన్న బియ్యం ఇస్తున్న తెలంగాణా రాష్ట ప్రజా ప్రభుత్వం
- సన్న బియ్యం ఇస్తున్న తొలి రాష్టంగా తెలంగాణ చరిత్రలో నిలిచిపోతుంది
- ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి పౌరసరఫరా శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన : దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్



దుబ్బాక/ అక్బర్ పేట భూంపల్లి సూర్యమేజర్ న్యూస్: మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో సోమవారం రోజున దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్ మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతి పేదవారి కుటుంబానికి సన్న బియ్యం ఇవ్వాలన్న దృక్పథంతో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి. పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి. తో కలిసి ఆదివారం రోజున ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని హుజూర్ నగర్ నియోజకవర్గంలో చారిత్రాత్మక సన్నబియ్యం పంపిణీ పథకాన్ని ప్రారంభించడం జరిగిందని తెలిపారు. ఏప్రిల్ ఒకటి నుండి రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి ఈ పథకం వర్తిస్తుందని తెలియజేశారు. సన్న బియ్యం పంపిణీ పథకం ద్వారా రాష్ట్రంలోని 80% పైగా ప్రజానీకానికి లబ్ధి చేకూరుతుందని తెలిపారు. దేశంలోనే సన్న బియ్యం పంపిణీ పథకాన్ని ప్రవేశపెట్టిన తొలి రాష్ట్రంగా తెలంగాణ ప్రజా ప్రభుత్వం చరిత్రలో నిలుస్తుందని తెలియజేశారు. ఈ పథకాన్ని ప్రవేశపెట్టిన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి పౌరసరఫరాల శాఖ మంత్రి ఉ త్తంకుమార్ రెడ్డికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గత 10 సంవత్సరాలలో పీడీఎస్ బియ్యాన్ని మిల్లర్లు దళారులు రీసైక్లింగ్ చేసి కోట్లు సంపాదించారని వాటికి చెక్ పెడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పేదవారి కడుపు నింపాలన్న లక్ష్యంతో సన్నబియ్యం పంపిణీ పథకాన్ని ప్రారంభించిందని తెలిపారు. సన్న బియ్యం పంపిణీ పథకం తెలంగాణ రాష్ట్రంలో ఎప్పటికీ ఉంటుందని అలాగే ప్రజల గుండెల్లో కాంగ్రెస్ పార్టీ చిరస్థాయిగా నిలిచిపోతుందని అన్నారు.

# పవిత్ర రంజాన్ సందర్భంగా ఈద్గా దగ్గర ముస్లిం సోదరులకు

## రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే సంజీవరెడ్డి ఎంపీ సురేష్ కుమార్ శెట్కార్







నారాయణఖేడ్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గం మున్సిపల్ పట్టణంలో సోమవారం పవిత్ర రంజాన్ పండుగని పురస్కరించుకొని ఈద్గా దగ్గర ముస్లిం సోదరులతో కలిసి వారికి అలయ్ బాలయ్ చేసి ఈద్గా లో ప్రత్యేక ప్రార్థనలు చేసి ముస్లిం సోదరులందరికీ రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపిన జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ శేట్కర్ నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవ రెడ్డి ముందుగా ముస్లిం సోదరులందరికీ రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు అనంతరం ఎమ్మెల్యే ఎంపీ మాట్లాడుతూ ఈ పవిత్ర రంజాన్ సందర్భంగా ప్రతి ఒక్కరు సుఖసంతోషాలతో జీవించాలని మరియు ఈ రంజాన్ పండుగ ప్రతి ఒక్కరి జీవితాలలో వెలుగు నింపాలని వారన్నారు ఈ కార్యక్రమంలో వారి వెంట మాజీ జిల్లా ప్రణాళిక సంఘం సభ్యులు నగేష్ శేట్కర్ పీసీసీ సభ్యులు కర్నె శ్రీనివాస్ మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ స్వరూప్ శేట్కర్ మాజీ మున్సిపల్ వైస్ చైర్మెన్ దారం శంకర్ సెట్ మరియు ముస్లిం మత పెద్దలు, ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

# రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేసిన

## ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల.సంజీవరెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల.చంద్రశేఖర్ రెడ్డి









నారాయణఖేడ్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గం మున్సిపల్ పట్టణంలో పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులు ఆహ్వానం మేరకు సోమవారం వారి స్వగృహానికి వెళ్లి ముస్లిం సోదరులకు మరియు వారి కుటుంబ సభ్యులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేసిన ఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి ఈ కార్యక్రమంలో వారి వెంట పార్టీ నాయకులు రమేష్ చౌహాన్ బి.రాజు మనూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆకాష్ పాటిల్ పవన్, ముస్లిం సోదరులు కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలకు సి ఎం. ఆర్. ఎఫ్.

## చెక్కులను పంపిణీ : దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి



దుబ్బాక సూర్యమేజర్ న్యూస్ : బాధిత కుటుంబాలకు ముఖ్యమంత్రి రిలీఫ్ ఫండ్ చెక్కు లను సోమవారం రోజున దుబ్బాక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి. దుబ్బాక నియోజకవర్గంలోని పలు గ్రామాలకు సంబంధించిన లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమం రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య దుబ్బాక మండల మాజీ జెడ్పిటిసి కడతల రవీందర్ రెడ్డి ఆయా గ్రామాల మాజీ సర్పంచులు ఎంపీటీసీలు మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డ్రీమ్ ప్రాజెక్ట్

- ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనారిటీ ఇతర వెనుకబడిన తరగతుల నిరుద్యోగ యువత ఆర్థికంగా ఎదగాలి.
- రాజీవ్ యువ వికాసం పథకం ప్రగతిపై నిరంతరం సమీక్షిస్తా... రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క.
- రాజీవ్ యువ వికాసం పథకానికి ఎక్కువమంది దరఖాస్తులు చేసుకునే యువతను ప్రోత్సహించాలి.
- దరఖాస్తుదారులకు రెవెన్యూ అధికారులు కుల ఆదాయ దృపత్రాలు వెంటనే మంజూరు చేయాలి కలెక్టర్ క్రాంతి వల్లూరు.
- ఆన్లైన్లో దరఖాస్తు చేసిన దరఖాస్తు ఫారాలు ప్రజా పాలన కేంద్రాలలో సమర్పించాలి.

: జిల్లా అధికారులతో కలెక్టర్ వల్లూరు క్రాంతి సమీక్ష.

సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి : రాజీవ్ యువ వికాసానికి వీలైనంత ఎక్కువ మంది అర్హులు దరఖాస్తు చేసుకునే విధంగా జిల్లా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు. సోమవారం హైదరాబాద్ నుండి రాజీవ్ యో వికాస పథకానికి సంబంధించి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క,ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ప్రిన్సిపల్ సెక్రెటర్లు , జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. రాజీవ్ యువ వికాసం పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావిస్తుంది, అధికారులు అప్రమత్తంగా ఉండి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు ఆదేశించారు. నిరుద్యోగ యువత వారి కాళ్లపై వారు నిలబడాలన్న మహోన్నత ఆశయంతో ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకానికి పదివేల కోట్లు ఖర్చు చేస్తుందని, అధికారులు అంతా మనసుపెట్టి పనిచేయాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు. దశాబ్ద కాలంగా నిరుద్యోగ యువతపై ఇంత పెద్ద మొత్తంలో ఎప్పుడూ నిధులు ఖర్చు చేయలేదన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డ్రీమ్ ప్రాజెక్ట్ ఇది అని వివరించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తాను ఈ పథకం ప్రగతిపై నిరంతరం సమీక్షిస్తామని అన్నారు.





సంగారెడ్డి నుండి జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు.అనంతరం జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి జిల్లా అధికారులతో రాజీవ్ వికాసం పథకంపై సమీక్ష నిర్వహించారు. జిల్లాలో ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనారిటీ ఇతర వెనుకబడిన తరగతుల నిరుద్యోగ యువత ఆర్థికంగా ఎదిగేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాజీవ్ యువ వికాసం పథకానికి జిల్లాలో అత్యధిక సంఖ్యలో నిరుద్యోగ యువకులు దరఖాస్తు చేసుకునేలా జిల్లా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. కుల ఆదాయ ధ్రువపత్రాల కోసం దరఖాస్తు చేసుకున్న వారికి వెంటనే రెవెన్యూ అధికారులు కుల ఆదాయ ధ్రువపత్రాలు మంజూరు చేయాలన్నారు. రూ 50 వేల లోపు రుణం తీసుకున్న వారికి 100% రాయితీ , రూ లక్ష లోపు రుణం తీసుకున్న వారికి 90 శాతం రాయితీ, రెండు లక్షల వరకు రుణం తీసుకున్న వారికి 80% రాయితీ 2 లక్షల నుంచి నాలుగు లక్షల వరకు రుణం తీసుకున్న వారికి 70% రాయితీ లభిస్తుందని ఈ విషయంపై దరఖాస్తుదారులకు మండల స్థాయి అధికారులు అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. ఈ పథకం ఒక కుటుంబంలో ఒక వ్యక్తికి మాత్రమే వర్తిస్తుంది అన్న విషయాన్ని విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. ఈ పథకం రూ.రెండు లక్షల లోపు వార్షిక ఆదాయం ఉన్న వారందరూ అర్హులన్నారు. రేషన్ కార్డు ఆధార్ కార్డు కుల ఆదాయ ధ్రువపత్రాలతో దరఖాస్తుదారులు లిఆన్లైన్లో దరఖాస్తు చేసుకొని మండల పరిషత్ కార్యాలయాల లో, మున్సిపల్ కార్యాలయంలో ఉన్న ప్రజాపాలన కేంద్రాలలో తమ దరఖాస్తుల సంబంధిత పత్రాల కాపీలను అందజేయాలని కలెక్టర్ సూచించారులి రెవెన్యూ అధికారుల వద్ద పెండింగ్ ఉన్న కుల ,ఆదాయ ధ్రువపత్రాలను వెంటనే అందజేయాలని కలెక్టర్ ఈ సందర్భంగా అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ శాఖ / గిరిజన సంక్షేమ శాఖ అధికారి అఖిలేష్ రెడ్డి, జిల్లా బీసీ సంక్షేమ అధికారి జగదీష్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ రామాచారి,జిల్లా ఆయా శాఖల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# యువతకు స్వయం ఉపాధి కింద రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సహాయం

## : జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి: యువతకు స్వయం ఉపాధి అవకాశాలను కల్పిస్తూ ఆర్థికసాయం అందించడానికి ప్రభుత్వం చేపట్టిన రాజీవ్ యువ వికాసం పథకం జిల్లాలో సమర్థవంతంగా అమలు చేసే దిశగా ముందుకు పోతున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు.సోమవారం హవేలీ ఘన్పూర్ మండల కేంద్రంలోని మీసేవ సెంటర్లో రాజీవ్ యువ వికాసం పోర్టల్ ను పరిశీలించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పరిశీలించారు. స్వయంగా దరఖాస్తులు ఆన్లైన్లో నమోదు చేసుకునే విధానాన్ని నిర్వాహకులు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీ, ఎస్సీ ఎస్టీ మైనారిటీలు యువతి, యువకులకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించడానికి రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకానికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. ఈ పథకానికి సంబంధించి ఇప్పటివరకు హవేలీ ఘనపూర్ మండలంలో 68 దరఖాస్తు స్వీకరించడం జరిగిందని ఈ పథకం ద్వారా స్వయం ఉపాధి కింద సొంత వ్యాపారాల స్థాపనకు ప్రభుత్వం రాయితీ అందించనుందని తెలిపారు. నిరుద్యోగ యువతకు ఆర్థిక సహాయం అందించి వ్యాపారాల్లో రాణించేందుకు రాయితీని పొందవచ్చుని తెలిపారు. రాజీవ్ యువ వికాస పథకంలో సుమారు 75



రకాల యూనిట్ల ఏర్పాట్లుకు పథకాన్ని సద్వినియోగం చేసుకోవచ్చని తెలిపారు. జిల్లా స్థాయిలో నోడల్ అధికారిగా డిఆర్డీవో ఉంటారని తెలిపారు.రాజీవ్ యువ వికాసం పథకానికి అర్హులైన యువతి యువకులు వెబ్సైట్ అధికారిక https://tgobmms.gg.gov.in ఆన్లైన్ దరఖాస్తు చేయాలని, ప్రింట్ తీసిన దరఖాస్తును ఎంపిడిఓ, మున్సిపల్ పరిధిలో. మున్సిపల్ కమిషనర్ కు అందచేయాలని తెలిపారు.జిల్లాకు చెంది దారిద్ర్యరేఖకు దిగువన ఉన్నవారై, పరిమిత ఆదాయ వనరుల గల బీసీ, ఎస్టీ, ఎస్సీ, మైనారిటీ యువత రేషన్, పాన్ కార్డు ఫోన్ నెంబర్, ఫొటో, ఆధార్ కార్డ్, కుల, ఆదాయ, ధ్రువీ కరణ పత్రాలను దరఖాస్తులో నమోదు చేయాలన్నారు. దరఖాస్తులు స్వీకరణకు ఆఖరు తేదీ 5.04.2025 వరకు ఉందని అన్నారు. కలెక్టర్ మీసేవ సెంటర్ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# ఇమామ్ నగర్ మల్లన్న జాతరలో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు



జిన్నారం మేజర్ న్యూస్:జిన్నారం మండలం సోలక్ పల్లి గ్రామపంచాయతీ పరిధిలోని ఇమామ్ నగర్ లో మల్లన్న జాతర ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. సోమవారం జరిగిన ఉత్సవాల్లో పటాన్చెరు నియోజకవర్గ బిఆర్ఎస్ నాయకులు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మాజీ జెడ్పిటిసి కొలన్ బాల్ రెడ్డిలు ముఖ్య అతిథులుగా పాల్గొని మల్లన్న స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అగ్ని గుండాల కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు నాయకులను ఘనంగా సన్మానించారు. మల్లన్న ఆశీస్సులతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు రాజేష్, నాయకులు మాణిక్ యాదవ్, ప్రభాకర్ రెడ్డి, శివరాజ్, జనార్ధన్, ఆంజనేయులు, కృష్ణ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, రామకృష్ణ, పరమేష్ రెడ్డి, శాంత, వర్మ రెడ్డి, నారాయణ, మహేష్ యాదవ్, కృష్ణ, గణేష్, శేఖర్ రెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

# మెదక్ ఎమ్మెల్యే పరామర్శ



పాపన్నపేట, మేజర్ న్యూస్ : మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు సోమవారం పాపన్నపేట మండలంలో పర్యటించి బాధిత కుటుంబాలను పరామర్శించారు. ఆదివారం సాయంత్రం కొత్తపల్లి సొసైటీ చైర్మన్ రమేష్ గుప్త సతీమణి త్యార్ల సుజాత ప్రమాదవశాత్తు జారిపడి మరణించగా విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే ఆయన నివాసానికి చేరుకొని రమేష్ గుప్తను పరామర్శించారు. అదేవిధంగా గాంధారిపల్లి తామస్ రెడ్డి ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కుర్తివాడలో పట్లోళ్ల చంద్రప్ప, వడ్డేపల్లి దేవి రెడ్డి లు అనారోగ్యంతో మృతి చెందగా పట్లోళ్ల నాగరాజు ను, వడ్డేపల్లి సంజీవరెడ్డిలను పరామర్శించారు. అనంతరం దౌలాపూర్ కు చేరుకొని రాజా శ్రీకాంత్ రెడ్డిని పరామర్శించారు. రాజా శ్రీధర్ రెడ్డి మృతి చెందడం బాధాకరమన్నారు. ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రభాకర్ రెడ్డి, గోవింద్ నాయక్, రమేష్ గౌడ్, శ్రీకాంత్ రెడ్డి, మెదక్ వెంకటరమణ,శ్రీధర్, బల్వంతరావు,ఏగొండ,రాజేందర్,నరేష్, నరేందర్ గౌడ్, కిష్టయ్య తదితరులు ఉన్నారు.

# మతసామరస్యానికి ప్రతీక రంజాన్ పండుగ



రామాయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేట మండల పరిధిలోని నస్కల్ గ్రామంలో సోమవారం రోజున ముస్లిం సోదరులు రంజాన్ పండుగ వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. గత 30 రోజులుగా కటోర ఉపవాస దీక్షలు నిర్వహించి సోమవారం నెలవంక కనబడడంతో రంజాన్ పండుగ వేడుకలు నిర్వహించి ప్రత్యేక ప్రార్థనలు చేసి పూర్తయిన తర్వాత అలాయ్ బలాయ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మత సామరస్యానికి ప్రత్యేకగా రంజాన్ పండుగ వేడుకలు నెల రోజులపాటు నిర్వహిస్తామన్నారు. అల్లా దయవల్ల తెలంగాణ ప్రజలు బాగుండాలని వారు ప్రార్థనలో కొనియాడారు రంజాన్ పండగ ఉగాది పండుగ సందర్భంగా ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆలిండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు ఇచ్చిన పిలుపుమేరకు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎండి షానమద్, ఎండి అమాజ్, ఎండి జుబేర్, ఎండి రహీమ్, ఎండి హనీఫ్, ఎండి సద్దాం, ఎండి సులేమాన్, ఎండి ముస్తఫా, అబ్దుల్లా, ఎండి హనీఫ్, ఎండి నిజాం, ఎండి అమీద్, ఎండి సాజిద్, ఎండి ఫిరోజ్, కుల పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ముస్లిం సోదరులకు ఈద్ ముబారక్ తెలిపిన బి.అర్.ఎస్ రాష్ట్ర నాయకులు ఆదర్శ్ రెడ్డి



రామచంద్రపురం మేజర్ న్యూస్ : భారతి నగర్ మరియు రామచంద్రపురం డివిజన్ లో పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా ఈద్గా లో ప్రార్థనలు ముగించుకుని వస్తున్న ముస్లిం సోదరుల కు ఈద్ ముబారక్ తెలియజేసిన తెరాస నాయకులు ఆదర్శ్ రెడ్డి .అనంతరం ముస్లిం సోదరుల ఇంటికి వెళ్లి శుభాకాంక్షలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు పరమేష్ యాదవ్,డివిజన్ ప్రెసిడెంట్ బూన్,డివిజన్ మైనార్టీ అధ్యక్షుడు అజీముద్దీన్, మైనార్టీ నాయకులు గౌస్, రఫిక్,కుతుబద్దీన్, మునీర్,బాబా, షరీఫ్,జాకీర్,షకీల్ మైనార్టీ సోదరులు తదితరులు పాల్గొన్నారు.

# రంజాన్ మాసంలోనే దివ్య ఖురాన్ ఆవిర్భావం

**- పవిత్ర ఖురాన్ సర్వ మానవ సౌభ్రాత్వాన్ని బోధిస్తుంది**
**- దానధర్మాలు, జాతీయత, ధార్మికతల కలయిక రమదాన్**
**: ఎమ్మెల్సీ డాక్టర్ వంటేరు యాదవ రెడ్డి**



గజ్వేల్ మేదర్ న్యూస్ : రంజాన్ మాసంలోనే దివ్య ఖురాన్ ఆవిర్భవించగా, జకాత్, జాతీయత, ఆధ్యాత్మికతలను ముస్లింల పవిత్ర గ్రంథమైన ఖురాన్ బోధిస్తుందని ఎమ్మెల్సీ డాక్టర్ వంటేరు యాదవ రెడ్డి పేర్కొన్నారు. రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని ఈద్గా మైదాన్ లో ముస్లిం సోదరులు, మున్సిపల్ వైస్ చైర్మన్ జకియొద్దీన్ తదితరులకు పండగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ తో కలిసి ఆయన మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసంలో ముస్లింలు ఉపవాస దీక్ష చేపట్టి భక్తిశ్రద్ధలతో అల్లాకు కృతజ్ఞతగా ప్రార్థనలు నిర్వహించి దానధర్మాలు చేయడం ఆనవాయితీగా వస్తుందని తెలిపారు. ఏ మతానికి చెందిన పండగలైనా మానవహితాన్ని బోధించే సందేశం దాగి ఉంటుందని, పవిత్ర ఖురాన్ కూడా అదే బోధిస్తుందని స్పష్టం చేశారు. ముస్లింలు జరుపుకునే పండుగలో రంజాన్ కు అత్యంత ప్రాధాన్యత ఉండగా, దేవుడి పట్ల కృతజ్ఞతగా ఉండి జకాత్ (దానధర్మాలు) చేయాలని ఖురాన్ బోధిస్తుందని చెప్పారు. ముఖ్యంగా మానవీయ విలువలు, పరోపకారం, సహనం, త్యాగం, కరుణ, దయార్థ హృదయం, సమానత్వం, సామరస్య వాతావరణం, జాతీయతలను రంజాన్ మాసం సూచిస్తుందని, దీనిని దృష్టిలో పెట్టుకొని సోదర భావంతో ప్రతి ఒక్కరు మెలగాలని ఆయన ఆకాంక్షించారు.

# సమిష్టి కృషి తో దుబ్బాక ప్రాంత విద్యార్థులకు నూతన గ్రంథాలయం భవనం

**-దుబ్బాక లైబ్రరీ భవననిర్మాణానికి నిధులు మంజూరు చేపిస్తా : నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి**
**: కృతజ్ఞతలు తెలిపిన టి జె ఎస్ పార్టీ జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు కీసర స్వామి**




దుబ్బాక సూర్యమేజర్ న్యూస్: దుబ్బాక పట్టణ కేంద్రములో నూతన గ్రంథాలయ ఏర్పాటుకు కృషి చేస్తానని నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి. ఆయనకు కృతజతలు తెలిపిన కీసర స్వామి ఈ సందర్భంగా కీసర స్వామి మాట్లాడుతూ సిద్దిపేట జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కెడం లింగమూర్తి ఆదేశానుసారం దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి శ్రీనివాస్ రెడ్డి ని కలవడం జరిగిందన్నారు. అనంతరం దుబ్బాక లైబ్రరీ భవనం గురించి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ని కోరడం జరిగిందన్నారు. వారు తెలంగాణ డెవలప్మెంట్ అర్బన్ ఫెడరేషన్ క్రింద కోటి 50 లక్షలతో భవనం నిర్మించుకుందామని చెరుకు శ్రీనివాస్ రెడ్డి హామీ ఇవ్వడం జరిగిందని తెలిపారు. చాలా సంవత్సరాల నుండి దుబ్బాక లో పరిమి నెంట్ భవనం లేక చాలా మంది విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు. విద్యార్థుల సమిష్టి కృషి పోరాటము తో జిల్లా గ్రంధాల సంస్థ చైర్మన్ లింగమూర్తి సహకారం తో గ్రంధాలయానికి పునాది పడుతుందని అన్నారు. ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ దుబ్బాక నియోజకవర్గ విద్యార్థుల దృష్టిలో ఉంచుకొని రానున్న ఉద్యోగ నోటిఫికేషన్ లో విద్యార్థులకు ఇబ్బంది కలగకుండా ఉండేందుకు కాంగ్రెస్ పార్టీ దుబ్బాక ఇంచార్జ్ చేరుకు శ్రీనివాస్ రెడ్డి కృషి కూడ ఉందని వారు తెలిపారు. విద్యా విషయంలో రాజకీయ జెండాలను పక్కనపెట్టి దుబ్బాక ను విద్యారంగంలో ముందుకు తీసుకుపోవాల్సిన బాధ్యత మనందరి మీద ఉందని అన్నారు.

# ఘనంగా నిర్వహించిన రంజాన్ పండగ వేడుకలు



రాయికోడ్ , సూర్య మేజర్ న్యూస్: పవిత్ర రంజాన్ పండుగను పురస్కరించుకుని సోమవారం నాడు రాయికోడ్ మండలంలోని వివిధ గ్రామాలలో ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో రంజాన్ పండగను ఘనంగా జరుపుకున్నారు. ఈద్గాల వద్దకు పెద్ద సంఖ్యలో చేరుకొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం ఒకరి నొకరు ఆలింగనం చేసుకుని ఈద్ ముబారక్ చెప్పుకున్నారు. మసీదులు, ఈద్గాల వద్ద నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో ముస్లీం లు భారీగా పాల్గొన్నారు. నమాజు అనంతరం స్నేహితులు, బంధుమిత్రులు ఆలింగనాలు చేసుకొని ఒకరికొకరు రంజాన్ శుభాకాంక్షలు చెప్పుకున్నారు. మామిడిపల్లి గ్రామంలో మాజీ ఏ.ఎం.సి డైరెక్టర్ మహబూబ్ పటేల్, మాజీ కో అప్షన్ సభ్యులు సాధక్ పటేల్ కు పలువురు నాయకులు, అభిమానులు, బంధువులు ఆలింగనం చేసుకుని రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈయొక్క కార్యక్రమంలో మామిడిపల్లి మాజీ ఎంపిటిసి మహంకాళి, సీనియర్ నాయకులు బాబర్ పటేల్, భీమ్ రావు పటేల్, గొల్ల మణిక్యయ్య, యువ నాయకులు రజినీకాంత్ పటేల్, సతీష్ యాదవ్, మల్లేష్ యాదవ్, చాకలి శంకర్, శేరి పాషా, హసన్ పటేల్, మహ్మద్ ఇమ్రాన్, మహ్మద్ ఇస్మాయిల్, తదితరులు పాల్గొన్నారు.

# రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బాలాజీ నర్సింలు



రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్: రంజాన్ పర్వదినం సందర్భంగా మండల ముస్లిం సోదర , సోదరీమణులకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బాలాజీ నర్సింలు మరియు రాయికోడ్ మాజీ సర్పంచ్ కేదార్నాథ్ పాటిల్ శుభాకాంక్షలు తెలిపారు ఈ పవిత్ర మాసం దీక్షలు ప్రేమ దయ సౌభ్రాతృత్వం గుణాలను పంచుతుందని పేర్కొన్నారు రంజాన్ పండుగను అల్లా దయతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు ఈ యొక్క కార్యక్రమంలో రఫిక్ మియా, సద్దాం,కరీంమ్, సాబ్, మరియు తదితరులు పాల్గొన్నారు.

# రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన ఏఎంసీ చైర్మన్ నరేందర్ రెడ్డి



గజ్వేల్ మేజర్ న్యూస్: పవిత్ర రంజాన్ పండగ పర్వదినాన్ని పురస్కరించుకొని గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి ఈద్గా మైదాన్ వద్ద ముస్లిం సోదరులకు పండగ శుభాకాంక్షలు తెలిపారు. సర్వ మానవ హితాన్ని బోధించే ఖురాన్ పవిత్ర గ్రంథంగా మైనార్టీలు భావిస్తుండగా, రంజాన్ మాసంలో జకాత్ ఆచరించడం ఆనవాయితీ అని పేర్కొంటూ అల్లాకు కృతజ్ఞతగా భక్తిశ్రద్ధలతో నమాజ్ నిర్వహించుకున్నట్లు స్పష్టం చేశారు. ముఖ్యంగా రంజాన్ పండగ జాతీయత, సంస్కృతి వికాసానికి దోహదపడుతుందని తెలిపారు. దాతృత్వం, క్రమశిక్షణ, ఆధ్యాత్మికత కలయికలే రంజాన్ పండగని ఆయన అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో మజీద్ కమిటీ చైర్మన్ సయ్యద్ మతీన్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ డాక్టర్ వహీద్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అజహర్, మైనార్టీ నేత అజ్గర్, పట్టణ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రాములు గౌడ్, నేతలు కుంట్లలక్ష్మారెడ్డి, గుంటుకు శ్రీనివాస్, శ్రీనివాస్ రెడ్డి, సురేష్, నేత నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రంజాన్ పర్వదిన వేడుకలు



మద్దూర్/మేజర్ న్యూస్ : మద్దూర్ దూల్మిట్ట మండల కేంద్రాలతో పాటు మండలంలోని లద్నూర్,మర్మాముల, సలాకాపూర్ జాలపల్లి, బైరాన్ పల్లి, తదితర గ్రామాల్లో రంజాన్ పర్వదిన వేడుకలను ముస్లింలు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. స్థానిక ఈద్గాల వద్ద ముస్లిం సోదరులు సామూహిక ప్రార్థనలు చేశారు. ముస్లిం మత పెద్దలు కురాన్ సూక్తులను బోధించారు. ముస్లిం సోదరులు ఒకరికొకరు అలై బలై చేసుకొని ఈద్ ముబారక్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

# నాగ్వర్ గ్రామంలో భక్తిశ్రద్ధలతో
## ఘనంగా రంజాన్ వేడుకలు



రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ : మండల కేంద్రమైన రాయికోడ్ తో పాటు వివిధ గ్రామాలలో సోమవారం నాడు నాడు రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని ఘనంగా నిర్వహించిన వేడుకలు నాగ్వర్.గ్రామంలో రంజాన్ పండగ సందర్భంగా ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు అనంతరం ఒకరికొకరు రంజాన్ పండగ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని మరియు అదే విధంగా వర్షాలు సమృద్ధిగా కురిసి పాడిపంటలు బాగా పండాలని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించడం జరిగిందని వారు తెలియజేశారు ఈయొక్క కార్యక్రమంలో ఎంపీపీ కో ఆప్షన్ మెంబర్ అభేద్ పటేల్ మరియు గ్రామ మత పెద్దలు యువకులు చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

# సిరూర్ గ్రామంలో
# ఘనంగా రంజాన్ వేడుకలు

రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్: మండల పరిధిలోని సిరూర్. గ్రామంలో సోమవారం నాడు మతసామరస్యానికి పరస్పర సదవగాహనకు సమైక్యతకు



ప్రతీక ముస్లిం సోదరులు అత్యంత పవిత్రంగా జరుపుకునే రంజాన్ పండుగ ఘనంగా సిరూర్ గ్రామంలో వేడుకలు జరుపుకున్నారు రంజాన్ పండగ సందర్భంగా ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు అనంతరం ఒకరికొకరు రంజాన్ పండగ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని మరియు అదే విధంగా వర్షాలు సమృద్ధిగా కురిసి పాడిపంటలు బాగా పండాలని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించడం జరిగిందని తెలిపారు ఈయొక్క కార్యక్రమంలో మండల కాంగ్రెస్ యూత్ మాజీ అధ్యక్షుడు బాసిత్ పటేల్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఖాజా పటేల్,సయ్యద్ హైమద్ పటేల్,సమీర్, అనీమ్, మతీన్,మందన్, గ్రామ మత పెద్దలు యువకులు చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్రీయ విద్యాలయంలో ప్రవేశాల దరఖాస్తులు ఆహ్వానం




కంది సూర్య మేజర్ న్యూస్ : కంది మండలం, ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ పరిధిలోని కేంద్రీయ విద్యాలయంలో రెండవ తరగతి నుండి పై తరగతుల వరకు ప్రవేశాల కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపల్ తెలిపారు. దరఖాస్తుల స్వీకరణకు ఈనెల 11వ తేదీ చివరి రోజుగా నిర్ణయించారు.ఇచ్చిన గడువులోపు ఆసక్తి గల విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాల కార్యాలయం నుండి దరఖాస్తు ఫారాలను పొందించి, పూర్తి చేసిన ఫారాలను అక్కడే సమర్పించాలి. ఆయా తరగతుల్లో ఖాళీల ఆధారంగా ప్రాధాన్యతా క్రమంలో సీట్లు భర్తీ చేయబడతాయని ప్రిన్సిపల్ పేర్కొన్నారు.

## శ్రీ జ్యోతిర్వాస్య విద్యాపీఠంలో విద్యా గణపతి దేవాలయ భూమి పూజ



సంగారెడ్డి మేజర్ న్యూస్ : సంగారెడ్డి మండలం, ఫసల్వాది గ్రామంలోని శ్రీ జ్యోతిర్వాస్య విద్యాపీఠం ప్రాంగణంలో విద్యా గణపతి దేవాలయ భూమి పూజ కార్యక్రమం సోమవారం ఘనంగా నిర్వహించారు. పీఠం వ్యవస్థాపకుడు బ్రహ్మశ్రీ డాక్టర్ శ్రీ మహేశ్వర శర్మ సిద్ధాంతి పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రపంచంలోనే ప్రథమంగా స్త్రీ స్వరూపంలో గణపతి దేవాలయాన్ని నిర్మించనున్నట్లు ప్రకటించారు. విద్యార్థులకు జ్ఞానానికి, విద్యాభివృద్ధికి ఇది ప్రత్యేక శక్తిని అందిస్తుందని తెలిపారు. భూమి పూజ కార్యక్రమంలో విద్యాపీఠం సభ్యులు, భక్తులు, పండితులు, ఇతర ప్రముఖులు పాల్గొని దేవాలయ నిర్మాణానికి మద్దతునిచ్చారు. **జ్యోతిర్వాస్తు విద్యాపీఠంలో ఉగాది వేడుకలు**

సంగారెడ్డి మండలం ఫసల్ వాదిలోని శ్రీ జ్యోతిర్వాస్తు విద్యాపీఠంలో ఉగాది వేడుకలు ఆదివారం రాత్రి ఘనంగా నిర్వహించారు. విద్యాపీఠం వ్యవస్థాపకులు బ్రహ్మశ్రీ డాక్టర్ శ్రీ మహేశ్వర శర్మ సిద్ధాంతి పంచాంగ శ్రవణ కార్యక్రమాన్ని చేశారు. భక్తులు శివ పంచాక్షరి నామాన్ని జపించారు. విద్యాపీఠంలో విశిష్ట సేవలు అందించిన సభ్యులకు పురస్కారాలను అందజేశారు.

## సప్తహ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి



కల్హేర్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గం లోని కల్హేర్ మండల్ కృష్ణాపూర్ గ్రామంలో సోమవారం అంగరంగ వైభవంగా భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్న అఖండ హరినామ సప్తహ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆశీస్సులు తీసుకున్న ఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి అలాగే ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో వారి వెంట మాజీ జడ్పీటీసీ నరసింహారెడ్డి, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్ గౌడ్ బేతయ్య భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## దాబా హోటల్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న జిఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్



నారాయణఖేడ్ మేజర్ న్యూస్: నారాయణఖేడ్ నియోజకవర్గంలోని మనూరు మండల్ బోరంచ గ్రామంలో ప్రవీణ్ నూతనంగా ఏర్పాటు చేసిన దాబా హోటల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో సోమవారం ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించిన జిఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్ గుజ్జప్ప మచ్చేందర్ ఈ కార్యక్రమంలో వారి వెంట కంగ్టి మండల పార్టీ అధ్యక్షులు గంగారం, ర్యాలమడుగు మాజీ ఎంపిటిసి అంబ్రె నాయక్, రుద్రారం తాజా మాజీ సర్పంచ్ ప్రభాకర్, పార్టీ నాయకులు శ్రీకాంత్ రాథోడ్, ఆనంద్, భాస్కర్, సీమన్, సందీప్ శామయ్య, శ్రీనివాస్, సంసన్ అధికారులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసిన మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి



నారాయణఖేడ్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గం మున్సిపాలిటీలో రంజాన్ పర్వదినం సందర్భంగా మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బషీద్ మాజీ ఎంపిటిసి ముజ్ మిల్ ఆహ్వానం మేరకు వారి ఇంటికి వెళ్లి ముస్లిం సోదర సోదరీమణులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేసిన ఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి ఈ కార్యక్రమంలో వారి వెంట మాజీ మున్సిపల్ చైర్మన్ నజీబ్, కౌన్సిలర్ అభిషేక్ శెట్కార్, పట్టణ పార్టీ అధ్యక్షులు నగేష్ సెట్, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బషీద్, మాజీ మాజీ ఎంపీటీసీ ముజామిల్, మాజీ కో ఆప్షన్ సభ్యులు ఉబెద్, అంబదాస్, లతీఫ్ సెట్, ఇమ్రాన్, జావిద్ పాన్ షాప్, మల్గొండ, లక్ష్మణ్ నాయక్, చింటూ నరేష్, అబ్దుల్ జబ్బర్, సంగమేష్,ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## కౌడిపల్లి లో ఘనంగా రంజాన్ వేడుకలు



కౌడిపల్లి మేజర్ న్యూస్: మండల కేంద్రములో రంజాన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. సోమవారం నాడు రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని స్థానిక ఈద్గా వద్ద మత పెద్దల సమక్షంలో ప్రత్యేక ప్రార్థనలు జరిపారు. అనంతరం ఒకరినొకరు ఆలింగం చేసుకొని రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ముస్లిం సోదరులకు స్థానిక కాంగ్రెస్ నాయకులు కౌడ శ్రీనివాస్ గుప్తా ప్రత్యేక శుభాకాంక్షలు ఈ సందర్భంగా తెలియజేశారు.

## రంజాన్ ప్రత్యేక ప్రార్థనలు



రేగోడు సూర్య మేజర్ న్యూస్ : రంజాన్ పండగను పురస్కరించుకొని నూతన వస్త్రాలను ధరించి శోభయమానంగా బయలుదేరి ఈద్గాలు,మసీదుల వద్ద ముస్లిం సోదరు సోమవారం మండల కేంద్రమైన రేగోడు తో పాటు మండలంలోని కొత్వాల్ పల్లి, లింగంపల్లి, జగిర్యాల గజ్వాడా తదితర గ్రామాల్లో ముస్లిం సోదరులు రంజాన్ ప్రత్యేక ప్రార్థనలను చేశారు. ఖాజీ హామిదోద్దీన్ ఖాతిబ్ పుస్తక పఠనం చేశారు. ప్రత్యేక ప్రార్థనల అనంతరం కుల మతాలకు అతీతంగా పండగ శుభాకాంక్షలు తెలియజేసుకోన్నారు.

## అందోల్ లో ఘనంగా రంజాన్ వేడుకలు



ఆందోల్ మేజర్ న్యూస్: గత 30 రోజులుగా ముస్లింలు ఉపవాస దీక్షలో ఉండి ముస్లిం పండుగలలో ఒకటైన పవిత్ర పండుగ రంజాన్ పర్వదినం సందర్భంగా స్థానిక జోగిపేట పట్టణంలోని రంజాన్ పండుగను ముస్లిం సోదరులు ఘనంగా నిర్వహించారు. సోమవారం జోగిపేట ఈద్గా వద్ద ముస్లిం సోదరులు 9:30 గంటల ప్రాంతంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.

చిట్టిబాబు ఆధ్వర్యంలో.... స్థానిక 17వ వార్డు మాజీ కౌన్సిలర్ చిట్టిబాబు ఆధ్వర్యంలో స్థానిక మదీనా మసీదు వద్ద శురుకుర్మా ఏర్పాటుచేసి ముస్లిం సోదరులకు పండగ శుభాకాంక్షలు తెలిపారు. పట్టణంలో ని కాంగ్రెస్ నాయకులు సురేందర్ గౌడ్, పట్లోళ్ల ప్రవీణ్ లు ముస్లిం సోదరులకు పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

## బిఆర్ఎస్ నాయకులు హరి సింగ్ దారుణ హత్య



కల్హేర్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గం లోని కల్హేర్ మండల కేంద్రం కొత్తచెరువు తాండకు చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు హరిసింగ్ ని ఆదివారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు హత్య చేశారు ఆ విషయం తెలుసుకున్న మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి సంఘటన స్థలానికి చేరుకొని హరి సింగ్ టిఆర్ఎస్ పార్టీ కోసం చాలా కష్టపడే వ్యక్తి అని ఆయనను రాజకీయ కక్షపూరితంగానే హత్య చేశారని చెప్పారు. హత్యకు కారణమైన వారిని వెంటనే శిక్షించాలని అలాగే హత్యకు ప్రోత్సహించిన వారిని కూడా వెంటనే శిక్షించాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నుండి నియోజకవర్గంలో అనేక హత్యలకు పాల్పడుతున్నారని ఇది హేయమైన చేయాలని మండిపడ్డారు ఈ కార్యక్రమంలో వారి వెంట తాజా మాజీ జెడ్పిటిసి నరసింహారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు రామ్ సింగ్, మాజీ ఎంపీపీ జలంధర్, మాజీ సర్పంచ్ లు బాలయ్య, గణపతి మాజీ ఎంపీటీసీలు సంగప్ప, శ్రీనివాస్ గౌడ్, మాజీ ఉపసర్పంచ్ సాయిలు, నాయకులు నరసింహా గౌడ్, పండరి, ప్రభు గౌడ్, లక్ష్మణ్ నాయక్ బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

# తూప్రాన్ లో రాఘువేంద్ర హాస్పిటల్ లో కాంపౌండర్ తో వైద్యం యాదగిరి మృతి

## - మృతదేహంతో ఆసుపత్రి వద్ద కుటుంబ సభ్యుల ఆందోళన

తూప్రాన్ మేజర్ న్యూస్: తూప్రాన్ మున్సిపాలిటీ పట్టణంలోని రాఘువేంద్ర హాస్పిటల్ లో వైద్యం వికటించడంతో శివ్వంపేటకు చెందిన చిప్ప యాదగిరి (47) మృతి ఆదివారం ఉదయం చెందాడు. ఈ సందర్భంగా బాధితులు తెలిపిన వివరాల ప్రకారం శివ్వంపేటకు చెందిన చిప్ప యాదగిరి నిన్న రాత్రి అర్ధరాత్రి సమయంలో కడుపునొప్పి వస్తుందని తూప్రాన్ పట్టణంలో ఉన్న రాఘువేంద్ర హాస్పిటల్ కి కుటుంబ సభ్యులు తీసుకొచ్చారు. ఆ సమయంలో ఆస్పత్రి డాక్టర్లు అందుబాటులో లేకపోవడంతో కాంపౌండర్లు చికిత్స చేయడంతో వైద్యం వికటించి ఆదివారం ఉదయం మరణించాడు. అయితే ఆసుపత్రి వైద్యులు హాస్పిటల్ లోనే ఉన్న మేము లేమని, బయటకు వెళ్లామని చెప్పి, కాంపౌండర్లతో వైద్యం చేయించారని బాధితులు ఆరోపించారు. ఆసుపత్రి వైద్యులే నిన్న రాత్రి వైద్యం చేశారని పేషెంట్ మరణించడంతో మేము అందుబాటులో లేమని కాంపౌండర్ వైద్యం చేశాడని అబద్ధం చెప్పి ఈ సమస్య నుండి తప్పించుకోవడానికి చూస్తున్నారని మృతుని కుటుంబ సభ్యులు విమర్శించారు. ఆసుపత్రిలో వైద్యం చేశారని, ఆస్పత్రి వైద్యుల నిర్లక్ష్యపు వైద్యంతోనే చెప్ప యాదగిరి మరణించాడని బాధితులు బాధిత కుటుంబ సభ్యులు, బంధువులు, గ్రామస్తులు ఆరోపించారు.కడుపు నొప్పి వచ్చిందని వస్తే డాక్టర్ లేకపోవడంతో కాంపౌండర్ ట్రీట్మెంట్ చేయడంతో



వైద్యం వికటించి కడుపు ఉబ్బి మృతి చెందినట్లు అనంతరం మృతదేహాన్ని ఆసుపత్రికి తీసుకువచ్చి దావఖానలో ఉంచారు. ఆస్పత్రి వద్ద డెడ్ బాడీతో కుటింబీకులు ఆందోళన చేపట్టారు. ఆ సమయంలో సంఘటన స్థలానికి చేరుకున్న ఎస్ఐ జి శివానందం తో పాటు పోలీసులు చేరుకున్నారు. ఆసుపత్రి వద్ద ఆందోళన చేపట్టిన మృతుని కుటుంబ సభ్యులతో ఎస్సై మాట్లాడి బాధితులకు నచ్చచెప్పారు. అనంతరం డెడ్ బాడీని మృతిని కుటుంబ సభ్యుల ఆసుపత్రి నుంచి తీసుకెళ్లారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసుకొని, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై జి.శివానందం తెలిపారు.

# ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ అద్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ప్రారంభోత్సవం

## : టి పి సి సి ప్రచార కమిటీ రాష్ట కో కన్వీనర్ శ్రీనివాస గుప్తా

### - గజ్వేల్ లో చలివెంద్రం ప్రారంభించిన ఉప్పల శ్రీనివాస్ గుప్త

గజ్వేల్ మేజర్ న్యూస్ : ప్రజల దాహార్తి తీర్చడానికి చలివేంద్రాలు ఉపయోగపడతాయని టిపిసిసి ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్ రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా అన్నారు సోమవారం సిద్దిపేట జిల్లా గజ్వేల్ లో ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ఆధ్వర్యంలో అమర నాగేందర్ సౌజన్యంతో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ తాజా మాజీ చైర్మన్ ఎన్ సీ రాజమౌళి, మాజీ కౌన్సిలర్ ఉప్పల మెట్టయ్య, నంగునూరి సత్యనారాయణ,ఐ వి ఎఫ్ రాష్ట్ర నాయకులు పబ్బా చంద్రశేఖర్, కటకం శ్రీనివాస్, కొడిప్యాక నారాయణ,జిల్లా అధ్యక్షుడు నేతి శ్రీనివాస్, ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ యువజన అధ్యక్షుడు ఎన్ సీ



సంతోష్, గోలి సంతోష్, ఐ వి ఎఫ్ సిద్దిపేట జిల్లా మహిళా అధ్యక్షురాలు స్వప్న, పట్టణ అధ్యక్షుడు కైలాస ప్రభాకర్ తో కలిసి చలివేంద్రాన్ని ప్రారంభించిన ఉప్పల శ్రీనివాస్ గుప్తా, అనంతరం శ్రీ సీతారామ ఉమామహేశ్వర ఆలయంలో స్వామి వారిని దర్శించుకుని ఎన్ సీ రాజమౌళి కుటుంబ సభ్యుల సౌజన్యంతో శివాలయానికి రిచ్యువల్ బెల్ ని ( గుడి గంట) బహుకరించి ప్రత్యేక పూజలు నిర్వహించి, నిర్మాణంలో ఉన్న శ్రీ కమలం



వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయ నిర్మాణ పనులను సమీక్షించారు ఈ సందర్భంగా ఉప్పల శ్రీనివాస్ గుప్తా మాట్లాడుతూ అందరికీ నూతన సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలుపుతూ, శ్రీ విశ్వావసు నామ సంవత్సరంలో అందరూ కోరుకున్నది నెరవేరాలని ఆకాంక్షించారు, ప్రతి ఒక్కరూ సేవా నిరతి కలిగి ఉండాలని ఎండాకాలం ప్రజల దాహార్తి తీర్చడానికి చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు ఆర్యవైశ్యులకు అండగా ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని అన్నారు ఈ కార్యక్రమంలో అత్తెల్లి కిషన్, ఆదిమూలం నారాయణ, జె శేఖర్,ప్రసాద్, సామ శ్రీధర్,దొంతుల సత్యనారాయణ, సంపత్, కొమురవెల్లి ప్రవీణ్, నోముల మహేందర్, బాలేష్, సంతోష్ ,ఫ్రెండ్స్ ఫర్ యు అసోసియేషన్ నాయకులు ఆర్యవైశ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రంజాన్ వేడుకలు

కొల్చారం మేజర్ న్యూస్: మెదక్ జిల్లా కొల్చారం మండలం వ్యాప్తంగా రంజాన్ పండగ ఘనంగా జరుపుకున్నారు ఈ ఏడాది రంజాన్ మాసం మార్చి 2వ తేదీ ఆదివారం ప్రారంభమైంది. నెలవంక దర్శనం ఆధారంగా భారతదేశంలో మార్చి 31వ తేదీ సోమవారం రోజున ఈద్ ఉల్ ఫితర్(రంజాన్) పండుగను జరుపుకున్నారు. ప్రతి ఒక్క ముస్లిం సోదరులు ఉపవాస దీక్షలు చేశారా ఉపవాసం అంటే సాధారణంగా తెల్లవారుజామున సూర్యుడు అస్తమించే వరకు ఆహారం, పానీయం తీసుకోకుండాముస్లింలు రంజాన్ యొక్క 29 నుండి 30 రోజులలో ప్రతి రోజు ఉపవాసం ఉండాలి. ముస్లింలకు అతి పవిత్రమైన మాసం రంజాన్. దివ్య ఖుర్ ఆన్ గ్రంథం దివి నుంచి భువికి ఈ మాసంలోనే వచ్చింది. ఈ నెలలో ఉపవాస దీక్ష ద్వారా శరీరాన్ని శుష్కింపజేయడం ద్వా రా ఆత్మ ప్రక్షాళన అవుతుంది. తద్వారా కామ, క్రోధ, లోభ, మోహ, మద, మత్సర్యాలు అదుపులో ఉంటాయి. రంజాన్



మాసంలో ముస్లింలు ఉపవాస దీక్షను ఆచరించిన విదితమే. ఉదయాన్నే అన్న పానాదులను సేవించడాన్ని సహరి అంటా రు. తిరిగి సాయంత్రం ఉపవాస దీక్ష విరమించి భోజనాన్ని సేవించడాన్ని ఇఫ్తార్ అంటారు. ఈ రంజాన్ ప్రతి ఒక్క ముస్లిం పవిత్రంగా భావించి రోజాను నిర్వహిస్తారు సోమవారం రంజాన్ సందర్భంగా ముస్లిం ప్రతి ఒక్కసోదరులు నమాజ్ పట్టించి తమ పూర్వీకుల సమాధుల వద్ద పూలతో ప్రార్ధనలు చేసి ఒకరికి ఒకరు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు.

# అంత్య క్రియలకు ఆర్థిక సాయం అందజేత

రామాయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేట మండల కేంద్రంలో కమ్మరి నరసింహ చారి (20) మనస్థాపానికి గురై ఆత్మహత్య చేసుకున్న విషయం తెలుసుకున్న మెదక్ బిఆర్ఎస్ నియోజకవర్గ ఇన్చార్జ్ కంట తిరుపతిరెడ్డి అంత్య క్రియల నిమిత్తం 5000 రూపాయలు తన అనుచరులతో అందించారు ఇందులో మావురం రాజు, తాడం మల్లేశం, నాయిని లక్ష్మణ్, తిరుమల గౌడ్ తదితరులు ఉన్నారు.



# కొండాపూర్ ఆశ్రమ పీఠాధిపతి సంఘం మహారాజ్ నీ దర్శించుకున్న జిఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్ గుబ్బపు మచ్చేందర్



నారాయణఖేడ్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గంలోని కొండాపూర్ హనుమాన్ ఆలయంలో సోమవారం జిఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్ గుబ్బపు మచ్చేందర్ కొండాపూర్ పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ సంగ్రామ్ మహారాజ్ ని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసి ఆశీస్సులు తీసుకున్నారు.ఈ సందర్భంగా మహారాజ్ వారికి ఆశీర్వచనాలు అందజేశారు ఈ కార్యక్రమంలో నాగలిగిద్ద మండలం తాజా మాజీ వైస్ ఎంపీపీ పండరి యాదవ్, నాలుగో వార్డ్ పార్టీ అధ్యక్షులు శ్రీకాంత్ రాథోడ్, అనుముల తుకారం భక్తులు అనుచరులు కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్వి నియోజకవర్గ అధ్యక్షుడు అంజా గౌడ్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే



నారాయణఖేడ్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గ బిఆర్ఎస్వి అధ్యక్షులు తుర్కపల్లి అంజాగౌడ్ జన్మదిన సందర్భంగా అంజా గౌడ్ కి శాలువా కప్పి సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి రాథోడ్ లక్ష్మీబాయి రవీందర్ నాయక్, ఖేడ్ పట్టణ అధ్యక్షులు నగేష్ సెట్, మాజీ సర్పంచ్ సంగప్ప, ఖేడ్ మండల బిఆర్ఎస్ ఉపాధ్యక్షులు నర్సింలు యాదవ్ ఖేడ్ మండల బిఆర్ఎస్ యువత అధ్యక్షులు మచ్చేందర్ ముదిరాజ్, ఖేడ్ తాలూకా కురుమ సంఘం ఉపాధ్యక్షులు మల్గొండ, టిఆర్ఎస్ సీనియర్ నాయకులు శివ, తదితరులు పాల్గొన్నారు.

# మహిళపై అత్యాచారం చేసిన ఇద్దరు అరెస్టు



సంగారెడ్డి క్రైమ్ మేజర్ న్యూస్: కంది మండలంలోని మామిడి పల్లి చౌరస్తా వద్ద జరిగిన అమానుష ఘటన ఒక్కసారిగా సంచలనం రేపింది. తెల్లవారుజామున సమయంలో ఆటో ఒకచోట ఆగింది. అందులో ఉన్న మహిళ తన గమ్యస్థానానికి వెళ్తుండగా, స్కూటీపై వచ్చిన ఇద్దరు దుండగులు ఆమెను చూసి మృగాళ్లలా ప్రవర్తించారు.

## సంఘటన ఎలా జరిగింది?

ఆటో డ్రైవర్ అనుమానంతో వారిని ప్రశ్నించేందుకు ముందుకు వచ్చాడు. అయితే, ఆ ఇద్దరూ డ్రైవర్ను బెదిరించి, మహిళను బలవంతంగా ఆటో నుంచి బయటకు లాక్కొని అత్యాచారానికి పాల్పడ్డారు. పరిసరాల్లో ఎవరూ సహాయం అందించలేకపోయారు. నిస్సహాయంగా మిగిలిపోయిన మహిళ, తీవ్ర మానసిక వేదన అనుభవించింది.

## నిందితుల అరెస్టు..

సహాయం కోసం పోలీసులను ఆశ్రయించిన బాధితురాలి ఫిర్యాదుతో, పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించారు. ఆధారాలను సేకరించిన అనంతరం, నిందితుల వివరాలు సేకరించి వారిని అరెస్టు చేశారు. సోమవారం సంగారెడ్డి ఎస్పీ పరితోష్ మీడియా సమావేశంలో ఈ ఘటనపై మాట్లాడారు. కేసును సీరియస్గా తీసుకున్నామని, నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు. కేసు నమోదు చేసి రిమాండ్ కు పంపిస్తున్నట్టు తెలిపారు.